

ARUNA FILMS

అరుణా ఫిలిమ్స్ వారి...

# బొమ్మల పెళ్లి

డైరెక్షన్....

R.M.కృష్ణస్వామి.







అరుణా ఫిలిమ్స్ వారి...

# బొమ్మల పెళ్లి

ARUNA FILMS

డైరెక్షన్.... R.M.కృష్ణస్వామి.

ప్రొడ్యూసర్లు: R.M.కృష్ణస్వామి. M.రాధాకృష్ణన్

## నటవర్గము

| | | |
|---|---|---|
| శివాజీ గణేశన్ | — | సూర్యం |
| వి. నాగయ్య | — | వకీలు పేరయ్య |
| యస్. వి. రంగారావు | — | సుబేదారు సింహాద్రి |
| రమణారెడ్డి | — | చలమయ్య |
| నల్ల రామమూర్తి | — | తిమ్మయ్య |
| వంగర వెంకట సుబ్బయ్య | — | సన్యాసి |
| గౌరీపతిశాస్త్రి | — | సోమయాజులు |
| వై. వి. రాజు | — | డాక్టరు |
| బి. వి. రమణాచారి | — | భీముడు |
| భావనా ఋషి | — | శంభు |
| జమున | — | సరోజ |
| శాంతకుమారి | — | పార్వతమ్మ |
| ఋష్యేంద్రమణి | — | శేషమ్మ |
| సూర్యకాంతం | — | భద్రమ్మ |
| మైనావతి | — | బుల్లెమ్మ |
| లక్ష్మీదేవి | — | కమల |
| సీతారామమ్మ | — | మంగమ్మ |

కథ, మాటలు :
ఆచార్య ఆత్రేయ

★

పాటలు :
శ్రీశ్రీ, ఆచార్య ఆత్రేయ

సంగీతం :
K. V. మహదేవన్, పుగళేంది

ప్లేబ్యాక్ గాయకులు :
జిక్కి, A. P. కోమల, సుశీల, A. M. రాజా,
స్వర్ణలత, P. నాగేశ్వరరావు.

ప్రొడ్యూసర్స్ : R. M. కృష్ణస్వామి, M. రాధాకృష్ణన్

డైరెక్షన్ : R. M. కృష్ణస్వామి

Recorded on (R. C. A.)
At
Aruna Cine Service

# కథా సంగ్రహము

"బొమ్మలపెళ్లి" చేస్తూ స్నేహితులతో ఆడుకుంటూ పాడుకుంటూ వుంటుంది సుబేదార్ సింహాద్రి కూతురు సరోజ. పక్కనున్న మైదానం నుంచి ఫుట్ బాల్ ఒకటి ఎగిరివచ్చి వాళ్లమధ్య పడింది. ఆ బంతికోసం కేకలు పెట్టారు కుర్రాళ్లు. ఆ బంతి తీసుకుని వాకిట్లోకి వచ్చింది సరోజ. సూర్యం నిల్చునివున్నాడు వాకిట్లో. బంతి అడిగి తీసుకుపోదామని. ఇద్దరి చూపులూ కలిశాయి. తెప్పరిల్లి సరోజ బంతియిచ్చి లోపలికి వెళ్ళిపోయింది. ఆ బంతిని తీసుకుని ఇంటికి వెళ్తాడు సూర్యం. వకీలు పేరయ్య తన కొడుకు సూర్యంకోసం పెళ్ళి సంబంధం మాట్లాడుతూంటాడు. తీరా విచారిస్తే తను అంతకుముందే కలుసుకున్న సింహాద్రి కూతురు సరోజే అని తేల్తుంది సూర్యానికి. సంతోషిస్తాడు.

ఆ విషయం భార్య పార్వతమ్మతో చెబుతాడు పేరయ్య. ఆమె ఎగిరిపడి ఎంతమాత్రం వీలుకాదంటుంది. తన తమ్ముడి కూతురు బుల్లెమ్మనే తన కొడుకు చేసుకోవాలనే ఆమెకోరిక. అందుకని బుల్లెమ్మతో వెంటనే బయల్దేరి రమ్మని పల్లెలోవున్న తన తమ్ముడు చలమయ్యకు జాబు వ్రాయిస్తుంది.

చలమయ్య భార్య భద్రమ్మకు తన కూతుర్ని పట్నంలోవున్న సూర్యానికివ్వాలని ఆశ. భద్రమ్మ తమ్ముడు తిమ్మయ్యకు తన అక్క కూతురు బుల్లెమ్మనే చేసుకోవాలని కోరిక. ఇంతలో పార్వతమ్మ వుత్తరం చేరింది వాళ్ళకు. తిమ్మయ్యను కాదని బుల్లెమ్మతో బయల్దేరుతారు భద్రమ్మ, చలమయ్య.

ఎవరెన్ని చెప్పినా సూర్యానికి సరోజతోనే అవుతుంది పెళ్ళి. కట్నాలూ కానుకలదగ్గిర తగాదా పెడుతుంది పార్వతమ్మ. పెళ్లాన్ని వదలి వచ్చేయమంటుంది కొడుకుని. సూర్యం వల్లకాదంటాడు. తల్లి తరఫున మామగారికి క్షమాపణచెప్పుకుని "చేపట్టిన భార్యను విడిచిపెట్టనివాడే మగవాడు, మానవుడు" అని చెపుతూ సరోజతో సహా ఇంటికొచ్చేస్తాడు సూర్యం.

బుల్లెమ్మతో అవుతుందనుకున్న పెళ్లి సూర్యానికి సరోజతో అయిపోయింది కనుక తిరిగి ఇంటికి పోదాం రమ్మంటాడు చలమయ్య భార్య భద్రమ్మను. వాళ్లమీద కసితీర్చుకోందే రానంటుంది భద్రమ్మ. చేసేది లేక చలమయ్య స్వగ్రామం చేరుకుంటాడు.

సరోజను సాధించటం మొదలుపెట్టారు పార్వతమ్మ, భద్రమ్మాను.

భార్యపడే బాధలు సహించలేక సూర్యం తల్లికి ఎదురుతిరుగుతాడు. తనూ తన భార్యతో వేరే కాపరం పెడతానంటాడు. అసలే రక్తపుపోటుతో బాధపడుతున్న వకీలు పేరయ్య, తల్లీకొడుకులమధ్య రాజీకి ప్రయత్నిస్తాడు. లాభంలేకపోయింది. ఇలాగే ఒకరోజు తగవు జరుగుతూండగా రక్తపుపోటు ఎక్కువై, సంసారం చీలిపోకుండా వుండేందుకుగాను "ఏమైనాసరే తల్లి మాట జవదాటను" అని సూర్యంచేత ప్రమాణం చేయించుకుని ప్రాణం విడుస్తాడు పేరయ్య.

చలమయ్య తిమ్మయ్యను తీసుకొని విచారింపుకు వస్తాడు. అక్కగారిని విచారించి, యికనైనా బుల్లితో ఇంటికి రమ్మని భద్రమ్మను అడుగుతాడు. రానంటుంది. తిరిగి వెళ్ళిపోతారు చలమయ్య, తిమ్మయ్యను.

తన కత్తికిక అడ్డులేకపోయింది పార్వతమ్మకు. పండగపూట అందరూ ఆడుకుంటూ, పాడుకుంటూ ఆనందంగావుంటే, సరోజను మాత్రం తిండి పెట్టకుండా ఎండ పెడుతుంది.

వకీలుగారింటికి పండగ ఫలహారాలు తీసుకువచ్చిన సింహాద్రిగారింటి పనిమనిషి మంగ, సరోజ బాధలు పడుతూ వస్తులుంటున్న సంగతి సింహాద్రితో చెబుతుంది. తండ్రికడుపు తరుక్కుపోయింది. కోపంతో బయల్దేరివస్తాడు పార్వతమ్మ వద్దకు.

వాకిట్లోకి వచ్చిన వియ్యంకుణ్ణి నానామాటలూ అని అవమానిస్తుంది పార్వతమ్మ. అవమానాన్ని భరించలేక తన బిడ్డను తనింటికి పంపించమంటాడు సింహాద్రి. అదనుకోసం ఎదురుచూస్తున్న పార్వతమ్మ భద్రమ్మ సాయంతో సరోజను ఇంట్లోంచి వెళ్ళగొడుతుంది. కొడుకు ఇంటికి రాగానే సరోజమీద లేనిపోని అబద్ధాలుచెప్పి తనంతట తానే తండ్రితో పుట్టింటికి పోయిందని చెబుతుంది. కాని బుల్లెమ్మ ద్వారా నిజం తెలుసుకుంటాడు సూర్యం. వెంటనే భార్యను పిలుచుకుని రావడానికి బయల్దేరుతాడు. అసలే, పార్వతమ్మచేసిన అవమానంతో కుమిలిపోతున్న సింహాద్రి, కూతురుకోసం వచ్చిన అల్లుడితో "పార్వతమ్మ బ్రతికుండగా తన కూతురు ఆ యింట్లో అడుగుపెట్టదని" చెప్పి పంపేస్తాడు. ఆశతో వచ్చిన సూర్యం నిరాశతో తిరిగి వెళ్ళిపోతాడు. భర్తను కలుసుకుందామని సంతోషంతో పరుగెత్తుకొని వచ్చిన సరోజకు ఆశాభంగమైంది.

ఎలాగైనా, బుల్లెమ్మను తీసుకుపోతే విధిలేక భద్రమ్మకూడా వస్తుందని ఆలోచనతో తిమ్మయ్యా, చలమయ్యా మళ్ళీవస్తారు. ప్రయత్నిస్తారు. లాభం లేకపోయింది. తిరిగి వెళ్ళిపోతారు.



సూర్యాన్ని రెండోపెళ్ళి బుల్లెమ్మతో చేసుకోమని కోరుతుంది పార్వతమ్మ. సరోజను మరిచిపోలేని సూర్యం కాదంటాడు. కాని పార్వతమ్మ పోరుపెట్టడం మానలేదు.

తండ్రికి తెలీకుండా, భర్తను కలుసుకుందామని బయలుదేరుతుంది సరోజ వకీలు పేరయ్యగారింటికి. వాకిట్లోనే పార్వతమ్మ అడ్డుపడిలోపలికి రానీకుండా, కోడల్ని వెళ్ళగొడుతుంది. ఇంటికి తిరిగివచ్చి సరోజ భర్తకు జాబురాస్తుంది. జవాబువచ్చింది. తీరా విప్పిచూస్తే "తనకూ, తన భర్తకూ ఇక ఎలాంటి సంబంధమూ లేదని" పార్వతమ్మ వ్రాసినజాబూ, సూర్యం రెండోపెళ్ళి శుభలేఖ రెండూ కనిపిస్తాయి. కుప్పకూలిపోతుంది. సరోజ.

సూర్యానికి రెండవపెళ్ళి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సరోజ మంగద్వారా భర్తకు బహుమానంగా ఒకపూలమాల, ఆ మాలతో వివాహకాలంలో తనకు చేసిన వాగ్దానం జ్ఞాపకంచేస్తూ ఒక జాబూ పంపిస్తుంది. ఇటు చూస్తే భార్యకిచ్చిన వాగ్దానం, అటుచూస్తే చావుసమయంలో తండ్రికిచేసిన ప్రమాణం, పైగా రెండవపెళ్ళికి తయారు కమ్మంటూన్న తల్లిపిలుపూ, అన్నీ ఒక్కసారి సూర్యాన్ని చుట్టుముట్టేస్తాయి. చాలా బాధపడతాడు. ఆ కంగారులో మేడమీదినుంచి కిందకి పడిపోతాడు. పెద్ద దెబ్బ తగులుతుంది.

సరోజకీవార్త తెలిసింది. వెంటనే బయల్దేరింది భర్తవద్దకు. "అవమానించిన యింటికి ఏముఖం పెట్టుకుని పోతా"వని అడుగుతాడు సింహాద్రి కూతుర్ని. కులస్త్రీకి భర్తకంటే వేరే గతిలేదనిన్నీ, పుట్టినింటికీ, మెట్టినింటికీ పేరు తెస్తాననిన్నీచెప్పి అనుమతి అడుగుతుంది. అర్థమయింది సింహాద్రికి. సంతోషంతో స్వయంగా సరోజను సూర్యంవద్ద దిగపెడతాడు. వాళ్ళ అన్యోన్య ప్రేమను అర్థం చేసుకుంటాడు. పార్వతమ్మ ఎన్ని దెప్పిపొడుపులు పొడిచినా తలవంచుకొని ఇంటికి వస్తాడు. కన్నబిడ్డ కాపురము బాగుపడుతుందనే వుద్దేశంతో వున్న ఇల్లూ, పెన్షనూ తెగనమ్మి, కావలసిన కట్నాలూ, కానుకలూ తీసుకుని అల్లుడింటికి బయల్దేరుతాడు సింహాద్రి.

ఎలాగైనాసరే కోడలిని ఇంట్లోనుంచి వెళ్ళగొట్టాలని పూనుకుంటుంది పార్వతమ్మ.

ఏమైనాసరే తన భర్తనువదలి బైటకువెళ్లనని పట్టుపట్టుతుంది సరోజ.

తరువాత ఏం జరిగిందీ

తెరపై చూడండి.



# పాటలు

రచన: ఆత్రేయ పాడినవారు: జిక్కీ అండ్ పార్టీ

పాట నెం. 1

సరోజ: రారమ్మ! రారమ్మా! బొమ్మలపెళ్ళి నేడమ్మా
రంగైన అల్లుడిగారి వూరేగింపు చూడమ్మా
అందరు: రారమ్మ రారమ్మా! బొమ్మలపెళ్ళి నేడమ్మా
రంగైన అల్లుడిగారి వూరేగింపు చూడమ్మా
కమల: పగిడీ చుట్టీ తురాయిపెట్టి పట్టుపుటేనుగుపై నెక్కి-
వస్తున్నాడు అబ్బాయి వాయించండి సన్నాయి
బాణా సంచా కాల్చండీ బాంబులు టొట్లు పేల్చండీ
భయపడి అల్లుడు పడతాడేమో - పక్కన నలుగురు
నిలవండీ ॥రారమ్మ॥
సరోజ: ఆకాశమే పెళ్ళిపందిరౌనె మన
కందాల చంద్రుడే దీపమౌనె
చిన్నారి కోకిలమ్మ పెళ్ళిపాట పాడునే
వయ్యారి నెమలి ఆటలే ఆడునే ॥ రారమ్మ ॥
అందరు: ముత్యాల ముగ్గులు పెట్టి
రత్నాల పీటలు వేసి
కమల: అల్లుడిపక్కన పిల్లను చేర్చి మెళ్లో తాళికట్టిస్తాం
అందరు: మెళ్ళో తాళి కట్టిస్తాం
అమ్మలక్కలు అందరుచేరి
బొమ్మల పెళ్ళి చేయిస్తాం
బంగరు బొమ్మల పెళ్లమ్మా - మన
రంగుల బొమ్మల పెళ్లమ్మా ॥ రారమ్మ ॥

రచన: ఆత్రేయ పాడినవారు: పి. నాగేశ్వరరావు

పాట నెం. 2

చిక్కావే చినదానా! నిక్కావే నెరజాణా
ఎగిరే ఎద్దే గంతనుమోయా లెప్పుడుగానీ, తెలుసునా?
అందాలన్నీ కురిపించీ ఆశలు నాలో కలిగించీ





అందీ అందక వూరించీ వుడికించీ
కాళ్ళల్లో మువ్వలతో కళ్ళల్లోన నవ్వులతో
వూగించీ తేగించీ హుళక్కి-చేసీ వెళ్ళావే ॥చిక్కావే॥
మనసూ మనసూ పెనవేసీ
మనిషిని అట్టే నిలవేసీ
మాయవేసే నిను చూసీ మతిమాసీ
గుండెల్లో అనురాగం-గొంతుకలోన ఆవేగం
పెరిగిందీ-విరిసిందీ-పెళ్ళిముహూర్తం పెట్టిందీ ॥చిక్కావే॥

రచన: ఆత్రేయ పాడినవారు: స్వర్ణలత, పి. నాగేశ్వరరావు

పాట నెం 3

బుల్లెమ్మ: చిట్టిబావా! చిట్టిబావా! చేసుకుంటావా? - పెళ్ళి
చేసుకొని నన్ను బాగ చూసుకుంటావా
అత్తకొడుకు పట్టణాన పుట్టివున్నాడు - అని
అమ్మచెబితే గట్టిగాను - నిన్నే నమ్మినాను ॥చిట్టి॥
సూర్యం: రావే తల్లీ! రావే బుల్లీ! రావణుని చెల్లీ!!! - నువ్వు
రాలేదని చూస్తున్నా రావె గండు పిల్లీ!
ఎప్పుడొచ్చావ్? ఎందుకొచ్చావ్? ఏమి సమాచారం?
నన్ను ఇలా పట్టుకున్నా వేమిటి గ్రహచారం!
బుల్లెమ్మ: నీకోసం కాచుకున్నా ఇన్నిఏండ్లుగా - నువ్వు
"వూఁ" అని ఒక్కమాట అంటే చాలుగా
చూడవద్దు పంచాగం కూడినదే ముహూర్తం
నేడే చేసుకుందాం ఏమిటి నీ వుద్దేశం? ॥ చిట్టి ॥
సూర్యం: చాలావుందే వ్యవహారం తగ్గవే - ఇలా
గోలచేసి నాతో నీవు నెగ్గవే
బుల్లెమ్మ: పల్లెటూరి పిల్లయిది పనికిరాదు అనుకోకు
మెల్లగాను మచ్చికైతే జిల్లెయిపోతావు నీవు ॥ చిట్టి ॥
సూర్యం: నీకు నాకు సరిపడదే - చావనా?
బుల్లెమ్మ: నే నే నుయ్యో గొయ్యో చూచుకొని దూకనా?
సూర్యం: లంగరు మన కందదనీ నోరు విప్పి చెప్పనా?
బుల్లెమ్మ: వంకతీసి నేను నీకు దొంగతాళి కట్టనా? ॥ చిట్టి ॥

రచన : ఆత్రేయ      పాడినవారు : ఎ. పి. కోమల & పార్టీ

పాట నెం. 4

కళ్యాణమే చెలి వైభోగమే
కన్నుల పండుగ ఈ దినమే
వెన్నెల రాజూ పెళ్ళికొడుకైతే
కలువల రాణీ పెళ్ళికూతురే ॥కళ్యాణమే॥

చిలిపిగా చూచేను అబ్బాయి
సిగ్గు ఒలకబోసేను అమ్మాయి
చిన్నారి జంట కన్నార జూచీ
చిగిరించి పూచేను విరజాజీ ॥కళ్యాణమే॥

చూపుతో అబ్బాయి సొక్కాడే
చక్కని అల్లుడు చిక్కాడే-
ఆ కిటు కేదో మాకు నేర్పించవే
నీకు పోటిగ సాటిగ రాబోమే ॥కళ్యాణమే॥

కోపం ఎందుకే మాపైనా ?
కొరకొర చూస్తావేమన్నా -
రేపోమాపో వస్తాడూ
యీ చూపుల తూపులు విసిరి చూడు ॥కళ్యాణమే॥

రచన : ఆత్రేయ      పాడినవారు : జిక్కి, ఎ. ఎమ్. రాజా

పాట నెం 5

ఇద్దరు : హాయిగా తీయగా
సరోజ : అనురాగం పండగ ఆనందం నిండగా



చేదా మీ కాపురము చెలిమి పొంగు ఇల్లుగా ॥హాయిగా॥
సూర్యం : నీ కన్నులందు వెన్నెల వున్నరోజు పున్నమి
చిన్నెలన్ని వెన్నెలై పూయనీ
సరోజ : చక్కనైన నావకూ చుక్కాని నీవుగా
అలలపై కలలపై కలకాలం సాగనీ
ఇద్దరూ : చేదా మీ కాపురము చెలిమి పొంగు ఇల్లుగా
॥హాయిగా॥



సూర్యం : నువ్వు నేను పువులై పువ్వులలో నవ్వులై
సరోజ : సరాగాల తోటలో పరాగాల బాటలో
ఇద్దరూ : చేదా మీ కాపురము చెలిమిపొంగు ఇల్లుగా ॥హాయిగా॥
సూర్యం : పెనవేసిన మాలతి నీవై
సరోజ : మనసంతా చిగిరించిన మావివి నీవై
సూర్యం : మన పొందే అందమై
సరోజ : కనువిందై వుందమే
సూర్యం : ఈడుగా
సరోజ : జోడుగా
ఇద్దరూ : వెలుగు నీడ జాడగా
చేదా మీ కాపురము చెలిమి పొంగు ఇల్లుగా ॥హాయిగా

రచన : ఆత్రేయ      పాడినవారు : సుశీల అండ్ పార్టీ

పాట నెం. 6

నిన్నే నిన్నే మేఘమా ! నిమిషంసేపు ఆగుమా
వెన్నెలనిండిన కన్నెల బ్రతుకుల చీకటిచేసీ పోవకుమా
అందాలన్నీ గాలించేసీ ఆనందానికి గాలంవేసీ
ఆకాశాన్నే అందుకోనాలని ఆశలు పెంచీ చేతులు చాచే
వెన్నెలనిండిన కన్నెల బ్రతుకుల
చీకటిచేసీ పోవకుమా ॥నిన్నే నిన్నే మేఘమా॥

కన్నారెన్నో కమ్మని కలలూ వూగారెన్నో వూహాడోలలు
దివినే భువికీ తెస్తామంటూ-జవాబులేనీ సవాలుచేసే
వెన్నెల నిండిన కన్నెల బ్రతుకులు
చీకటిచేసీ పోవకుమా ॥నిన్నే నిన్నే మేఘమా॥
సరాగములలో చక్కిలిగింతలు-నిరాశలందలి తీయనిబాధలు
పరువంలోనే పొందాలంటూ-పందెంవేసీ పరుగులు తీసే
వెన్నెల నిండిన కన్నెల బ్రతుకులు
చీకటిచేసీ పోవకుమా ॥నిన్నే నిన్నే మేఘమా॥







రచన : ఆత్రేయ　　　పాడినవారు : జిక్కి

పాట నెం. 7

జౌనా! ఇది తుదియౌనా
ఎడబాటే ఇక గతియౌనా
విడిపోయిన మా బ్రతుకులు ఇకపై
కలిసికొనుటయే కలయౌనా
అనురాగాన పెనవేసిన యీ
అనుబంధ మిటే తెగిపోయేనా　　॥జౌనా॥
కలిమిలేముల కలిసి వుందుమని
కన్నకలలే కల్లలాయెనా
వెలుగూ నీడల వేరుచేసే
యీ విపరీతమే విధియౌనా　　॥జౌనా॥

రచన : శ్రీశ్రీ　　　పాడినవారు : జిక్కి, ఎ. ఎమ్. రాజా

పాట నెం. 8

సూర్యం : రావో! కనరావో ఇటు రావేలేవో
నన్ను చేరగ రావో
ఆశలూరించి వేధించు రూపం
జీవితానందం వెలిగించే దీపం

సరోజ : దూరమైపోయె ఇది ఘోర శాపం
ఏనాడు చేశానో పాపం
కానరావో - చేరరావో　　॥రావో॥
కారుమేఘాన జడివాన రేగె
ప్రేమ హృదయాన సుడిగాలి వీచె

సూర్యం : అంతు కనరాని ఎడబాటు బాట
ఇంక ఎన్నాళ్ళీ కన్నీటి పాట
ఎన్నాళ్ళీ కన్నీటి పాట
కానరావో - చేరరావో　　॥రావో॥



రచన : ఆత్రేయ　　　పాడినవారు : జిక్కి

పాట నెం. 9

వసంత మింతేనా ఈ
వసంత మింతేనా
మూడుదినాల ముచ్చటయేనా
వసంత మింతేనా　　॥ఈ వసంత॥
మొగ్గకుతానే సిగ్గు నేర్పినది
బుగ్గలలోన నిగ్గుతీర్చినది
మధువును చిమ్మే మధుర క్షణానికి
మాయమైనదీ మాసిపోయినది
వసంత మింతేనా　　॥ఈ వసంత॥
గడచిన పచ్చనికాలం తలచీ
విడిచే వెచ్చనివూర్పు మిగిలినది
రేపన్నది ఆ రాజుకు వున్నది
నాపైనే ఈ శోకసమాధి
వసంత మింతేనా　　॥ఈ వసంత॥

★

## టెక్నీషియన్లు

పాటల రికార్డింగ్ : M. రాధాకృష్ణన్
సహాయకుడు : K. కృష్ణమూర్తి
మాటల రికార్డింగ్ : M. D. రాజారామ్
ఫొటోగ్రఫీ : C A. మధుసూదన్
ఎడిటింగ్ : R. M. వేణుగోపాల్
ఆర్టు : రాఘవన్
నృత్యము : P. కృష్ణమూర్తి
మేకప్ : ముకుందకుమార్, మాణిక్యం

## సహాయకులు

డైరెక్షన్ : E. V. S. శర్మ
రికార్డింగు : దొరై రాజు, శ్రీనివాసన్
ఫొటోగ్రఫీ : N. D. S. ప్రకాశ్, ద్వారకానాధ్
ఎడిటింగు : P. జీవనరావు
మేకప్ : రాజు
డ్రెస్సులు : M. వేలాయుధం
స్టిల్సు : నాగరాజరావు
ప్రొడక్షన్ : M. V. ఉమాపతి, R. M. పార్థసారథి
ప్రాసెసింగ్ : S. R. రంగనాధన్, విజయా లేబరేటరీ
స్టూడియో : పారమౌంట్, వాహిని, నెప్ట్యూన్